# కథ పేరేమిటి...?

ట్రింగ్...!

చదువుతున్న పుస్తకాన్ని మూసి తలెత్తింది కాత్యాయని.

ఐదున్నర...!!

వారాఫీస్‌నుండి యింటి కొస్తారు కాఫీ వేడిచేసి ఎదురెళ్ళి చిరునవ్వుతో లేకపోతే వారికోపం...!

అసలే వారిమధ్య చాలా మారిపోయేరు!! ఊరికినే కోప్పడుతున్నారు... కానిపోనిమాటలంటున్నారు... వారినెలా ప్రసన్నం చేసుకోవాలో తెలియడంలేదు... అబ్బ...! అన్నిడబ్బాలు ఒక్కలాగే వున్నాయి... పంచదార డబ్బా సమయానికికనుపించదు. ఆవిడాలో చనతో పాటు యంత్రంలా పని చేస్తుంది.

అంతలోనే జోళ్ళు శబ్దం జేస్తూ లోనికొచ్చేడు రఘునాథ్ భార్యనా పాదమస్తక మొక్కసారి పరిశీలనగా జూచేడు — నలిగినచీర, జారిన బొట్టు, చెదరినకురులు, యింతాలస్యంగా కాఫీ పెట్టడం... యివన్నీ ఆతడి అనుమానపుటాలో చనలు బుజువుచేస్తున్నాయ్...! గదిలోని కిటికీలో నుండి ప్రక్క మేడవైపు దృష్టి సారించేడు... ఓ ఆకారం కర్టెన్ చాటుకు తప్పుకుంది...!!

బలంగా భూమినితన్ని కాత్యాయని జుట్టుపట్టుకుని వీపుమీద గ్రుద్దేడు.

"ఏమిటండీ యిది ప్రతిరోజు,... అబ్బ... ఆగండి... ఎందుకొట్టుతున్నారూ...?" దెబ్బలు తింటూ ఏడుస్తూనే అడుగుతుంది కాత్యాయని...!!

"ఇంతసేపూ కాఫీపెట్టకుండా ఏంచేస్తున్నావ్... ఎక్కడికెళ్ళేవ్ ఖర్కశంగా ప్రశ్నించాడు రఘునాథ్.

"ఎక్కడికెళుతానండీ యేట్లోకి ...నవల చదువుకుంటూ పడుకున్నాను...టైమ్ తెలియలేదు..." కన్నీరుగారుస్తూనే సంజాయిషీ చెప్పుకొంది కాత్యాయని.

"మహాచదువుతున్నావ్... అబద్ధాల కోరుదొంగ..." పచ్చిబూతులు తిడుతున్నాడు.

ఆశ్చర్యపోయిందికాత్యాయని.

"ఏమిటండీ యీ అన్యాయం.. మరీ అసహ్యంగా తిడుతున్నారు. నేనేంచేసేను...?"

"నీకు తెలియదా...?"

"నావల్ల తప్పుంటే ఒక్కసారి చంపేయండి... ఎందుకీ రోజూ చిత్రవధ...!"

"చంపేయడం గాదు... రోజూ కొకండగోస్తాను దొంగ..." తన నోటికొచ్చినట్లల్లా తిడుతూ మెట్లు దిగుతున్నాడు.

"కాఫీ త్రాగివెళ్లండి..." కళ్లు తుడుచుకుని భర్తను పిలిచింది భారతీయ భార్య...!!

మాట్లాడకుండా రోడ్డెక్కేడు రఘునాథ్.

"ఏమిటి వీరి మనస్తత్వం... వచ్చిన కొత్తలో ఎంతో ప్రేమగా జూచేవారు. ఎందుకింతగా మారిపోయేరు. దారుణంగా కొడుతున్నారు... నేనేంచేసేనని నాకీశిక్ష..." బావురుమంది కాత్యాయని రెండవరోజు ఆఫీస్ కెళుతున్నానని చెప్పి ... పది నిమిషాలకే తిరిగొచ్చేడు.

అప్పటికే కాత్యాయని... పని పూర్తవడంతో కిటికీదగ్గర నిలబడి తీరిగ్గా తలదువ్వకుంటుంది. వచ్చి రావడంతోనే ఫెడీఫెడీమని రెండు గ్రుద్దులు గ్రుద్ది జుట్టుపట్టుకులాగేడు...

"ఏమిటండీ యిదీ... ఆఫీస్ కెళ్ళలేదా...? ఎందుకొట్టుతున్నారూ..." ఈ హఠాత్పరిణామానికి విస్తుపోయి ఏంమాట్లాడాలో తెలియలేదు కాత్యాయనికి.

"అవును... నేనాఫీస్‌కెళితే హాయిగా సైగలుచేస్తూ కూర్చునేదానివి..." ఎదుట మేడకిటికీవైపు జూచేడు... తలుపులు మూసె వున్నాయి.

"ఏంసైగలండీ... ఏమిటి మీ అనుమానం... అంటూనే భర్త జూచినవైపు జూచింది... శూన్యం! తనకేమి అర్థంగాలేదు ఓగ్లాసు మంచి నీళ్ళు తాగి ఆఫీసు కెళ్ళేడు రఘునాథ్.

భర్త విచిత్రప్రవర్తన కాశ్చర్యపోయి యేడవడం కూడా మర్చిపోయింది కాత్యాయని. ఆ సాయంత్రం చాలా ఆలస్యంగా ఇంటి కొచ్చేడు వస్తూనే పడగ్గది కిటికి

[తరువాయి 14 పుట నుండి]

# కథ పేరేమిటి...?

(7వ పుట నుండి)

లోగుండా ఎదురింటి మేడవైపు జూచేడు...? ఓ ఆకారం తప్పుకుంది ..." ఆ కిటికీలో కాత్యాయని తల పిన్ను ఒకటి కనిపించింది

అతని అనుమానాలకో రూపం యేర్పడింది... అంతే

"కాత్యా...!" కోపంగా అరిచేడు.

"ఏమిటండీ...!" బెదిరిన లేడిలా వణికిపోయింది.

"ఈ కిటికీలో నిలబడి తలదువ్వి కున్నావా ..?"

"లేదండి..."

"అబద్ధా లెప్పటినుండే దొంగ ముండ..."

అవునండీ... కిటికీలో అద్దం బెట్టుకుని క్రింద నిలబడే తలదువ్వుకున్నాను... నేను చిన్న పిల్లనా కిటికీ ఎక్కడానికి, ఓపిగ్గా సమాధానం జెప్పింది

"నాన్ సెన్స్..." తన తప్పు నెత్తి చూపించి దన్న కోపంతో ఫెడీ ఫెడీ మని కొట్టేడు.

కాత్యాయనేడుస్తూ వంటింట్లో కెళ్ళింది.

ఆ రాత్రి—

"ఛ! ఏమిటి అర్థంలేని ఆవేశం? ఎన్నాళ్ళిలా తన్నులు దినడం... అమ్మ నాన్న ఎంతో గారాబుగా పెంచి ఈయనను నమ్మి పెళ్ళి జేస్తే. నాకిచ్చే బహుమానమిదా!? ఏడుస్తు అటు తిరిగి పడుకుంది

ఆ సన్నివేశాన్ని తన కనుగుణంగా ఆలోచించుకుంటున్నాడు రఘునాద్.

ఆఁ. అర్థమౌతుంది. దీని మనసు పరాయక్తమైంది: ఆ మేడమీద అద్దెకుండే జులాయి వెధవకు ఫోజు కొడుతుంది. ఉత్తరాలు కూడా సాగుతుండవచ్చు ఆ మధురస్మృతులే నెమరువేసుకుంటూ అటు తిరిగి పడుకుంది. నిశ్శబ్దంగా లేచి వెళ్ళి ఆవిడ పెట్టెంతా వెదికేడు. చీరలన్నీ క్రింద పారేసేడు. అడుగున చిన్న చాకలేట్ టిన్నులాటి జాజికాయ పెట్టె చిన్నది. ఆ దొరికింనది ఆత్రంగా దెరవబోయాడు. రాలేదు. కాస్త గట్టిగా ప్రయత్నించేడు విసుగుబుట్టింది. అది లేస్తుందేమో కంగారుపడుతున్నాడు.

నేను తెరిచిస్తానీవ్వండి. భార్య స్వరానికి గతుక్కుమన్నాడు. ఆవిడ అందుకుని సులువుగా దెరిచింది. చూసేడు. పెళ్ళిచూపులకు ముందుగా పంపిన అతని ఫోటో ఒక్క క్షణం ఆశ్చర్యపోయినా. అనుమానం అవరించిందా తనిమనస్సు.

ఇది నాటకంలా భ్రమించింది. కోపంగా వెళ్ళి ప్రక్కమీద పడుకున్నాడు.

పెట్టెంతా జాగ్రత్తగా సర్దుకుని తనూ పడుకుంది కాత్యాయని. తెల్లవారింది—

యంత్రంలా పని చేసింది. తొమ్మిది గంటలకే భర్తకు అన్నం బెట్టి ది. అఁ తొందరగా పంపించేయాలని తాపత్రయపడుతుంది ఈ ముండ. ఇదిగో.

ఈ కిటకీ తెరిచేవంటే నేనూరుకోను, కఠినంగా శాసించి. బట్టలు సర్దుకుంటు అఫీసుకెళ్ళాడు.

దిగ్భ్రమచెందింది కాత్యాయని. ఏముందీ కిటికిలో ఏమిటీయనన్నా మానం. ఏమిటీ అర్థంలేని ఆజ్ఞ... జిజ్ఞాసగా కిటికీ తలుపులు తేరిచింది ఎదురింటి మేడవైపు జూచింది. కిటికీకున్న రంగురంగుల తెర గాలికి ఊగిసలాడుతుంది. ఓ అందమైన యువకుడు దాన్ని సగానికి తెరచి తననే దేవతలా. భక్తితో. జాలిగా చూస్తున్నాడు. ఈతన్ని జూచేనా వీరనుమానపడడం. అప్రయత్నంగా నవ్వుకుందావిడ మనస్సు. అంతకన్నా అందంగా ముందంగా నవ్వేడా యువకుడు, గభుక్కున యీావ తలకొచ్చింది నవుకొంది. పగలబడి నవుకొంది రఘునాద్ అనుమానానికి, సాయింత్రం అయిదున్నర.

కాఫీ కలిపి భర్తకిస్తుంటే అనుకోకుండా నవ్వొచ్చింది కాత్యాయనికి

ధాతుపుష్టి

కల్గించి, శీఘ్రస్కలనం, మూత్రం రోగాను, నిద్రలోను వీర్యంపోవుట ఆపి మంచి ఆనందం కలిగించుటకు మకర ధ్వజం కలిసినమాత్రలు — పాలతో సేవించే రాజౌషధము పథ్యంలేదు

10 రోజులకు రూ. 12లు

పైకం పంపాలి.

డాక్టర్ ఠిక్నం సన్స్

(ESTD 1904)

మలకపేట బిల్డింగ్సు,

అజంపూరా మార్కెట్ వద్ద,

హైదరాబాద్-36 ఆంధ్రప్రదేశ్

"అఁ...వార్తలీరోజు బాగా అందినట్లున్నాయ్. నవ్వుతుంది దొంగముండ" ఆ ఆలోచన రావడమే తడవు కాఫీ కప్పుతో ఆవిడ మొహంమీద గొట్టేడు.! కాత్యాయనిలో సహనం నశించింది... మౌనంగా వంటింట్లో కెళ్ళింది.

మరునాడు——

రఘునాద్ ఆఫీస్ కెళ్ళగానే కాత్యాయని కిటికీతలుపులు తెరిచింది... ఆతడు నవ్వుతూ తన వైపే చూస్తున్నాడు... భక్తిగా మరుక్షణం టప్ మంటూ వచ్చిన కాగితం ఉండపడింది...

అప్రయత్నంగా విప్పిచదివింది...!!

కాత్యాయనీ దేవిగారూ...! అబ్బ! ఈ గంభీరమైన మీ పేరు తలచుకుంటే నా హృదయ భక్తిశ్రద్ధలతో మీకు జోహార్ చేస్తుంది...క్షమించండి... ఇది ప్రేమలేఖ గాదు... నా సాహసాన్ని మన్నించి పూర్తిగా చదవండి...!

సుందరమైన సుకుమారమైన మీ మొఖం... పగిలిన కాఫీకప్పులపె కులు గ్రుచ్చుకుని ఎక్కడ పాడైపోతుందోనని నా భయం! తనకన్నా అందమైన భార్యగల ప్రతి మొనగాడు పడేబాధే యిది...! ఎన్నాళ్ళు మీరీనరకాన్ని అనుభవిస్తారు...? అనకూడదు గానీ... నేనైతే మీగు దొరికిందే అదృష్టమని భావించి... (పువ్వుల్లో బెట్టి పూజిస్తానని డాబుగొట్టను గానీ)... శక్తివంచన లేకుండా... మిమ్ములను సంతృప్తి పరచడానికి ప్రయత్నించేవాణ్ణి... క్షమించండి... సాహసించి లేఖ వ్రాసేను... సానుభూతిపలకడానికి మరొక గత్యంతరంలేదు..!!

మరొక్క కోరిక... మీరు ప్రతిరోజు పదింటి వాతొక్కసారి కనిపించండి...!! నేను బ్రతికున్నంతవరకూ మీరు క్షేమంగా ఉన్నారని తెలిస్తేచాలు...!! మీ

సౌందర్యభృత్యుడు

శివప్రసాద్...!!

ఉత్తరం పూర్తిగా చదివి తృప్తిగా రొప్పింది కాత్యాయని...!! చల్లని గాలి తగిలితె మేఘంవర్షిస్తుంది...!!

సున్నితమైన స్త్రీ హృదయానికా సానుభూతి చాలు!!

మళ్ళీ చదివింది... అందులో నైతే మీగుదొరికిందే అదృష్టమనిభావించి- పువ్వుల్లో పెట్టి పూజిస్తానని డాబుగొట్టను గానీ... శక్తివంచనలేకుండా మిమ్ములను సంతృప్తిపరుస్తాను... "అనేమాటల్ని బాగాఆకర్షించింది... ఆ వుత్తరాన్నాలా ఎన్నిసార్లు చదివిందో లెక్కలేదు టంగ్ టంగ్ మంటూ అయిదు గొట్టింది! ఉలిక్కిపడింది కాత్యాయని! స్టౌవెలిగించుకుని ఉత్తరాన్నిపూర్తిగాకాల్చికాఫీగిన్నె పెట్టింది

రోజూకన్నా ఈరోజు కాఫీ చాలా బాగుందే.!

ఉదయం దెబ్బ బాగా పని చేసినట్టుంది." మనసులోనే అనుకున్నాడు రఘునాద్.

అరక్షణం అతని మొఖంలోని భావాన్ను చదివి మౌనంగా లోనికెళ్ళింది

కిటికీలోగుండా ఎదురింటి మేడవైపు దృష్టిసారించేడు రఘునాద్.

ఇంకా ఆ తలుపులు తెరవలేదు.

బట్టలుమార్చుకుని వీధిలోనికెళ్ళేడు.

త్వరత్వరగా పనులు తెముల్చుకుంది కాత్యాయని.

ఈరోజావిడ మనస్సు ఎంతో తేలిగ్గాయుంది. స్నానంజేసి తనకిష్టమైన రోజ్ కలర్ చీరగట్టుకుని గుండ్రంగా బొట్టు దిద్దుకుని కిటికీదగ్గర నిలబడింది

అతని కిటికీకి రంగురంగుల పూల కర్టెన్ గాలికి నాజూగ్గా ఊగుతుంది.!!

ప్రసాద్ ఎక్కడనుండి గమనించేడో కర్టెన్ తొలగించుకుని కాత్యాయనికి రెండుచేతులతో నమస్కారం జేసేడు.

కాత్యాయని పెదవులు నవ్వుచున్నాయి. రెండు చేతులు కలిపి నమస్కరించింది.

అతడు మేడపైకి ఎక్కమని సైగ జేసేడు.

"అమ్మో..!" అన్నట్లు గుండెలమీద చేతులేసుకుంది వెడ..

అతను కర్టెన్ మూసివేసేను.!

కాత్యాయని మోము చిన్నవోయింది

అలాగే నిలబడింది.

రెండు నిముషాల కాతడు తెర తొలగించేను.

కాత్యాయని కళ్ళు నవ్వుతున్నాయి!

ప్రసాద్ దోసలిబట్టి ఒగులాబీ పువ్వును చూపించి అంజలిఘటించి దానికో చిన్న కాగితాన్ని చుట్టిటప్ మని విసిరేడు.!!

అతనికుసి తప్పలేదు.

కాత్యాయని దక్షిణ స్థనంమీద తగిలింది

అతని చిలిపితనానికి నోటిమీద చేతిను చుకుని నిండుగా నాజుగ్గానవ్వుకుంది.

నవ్వుకూ చుట్టియున్న కాగితాన్ని విప్పి చదువుకుంది

ఆత్రంగా——

"సౌందర్యశ్రీకి.

పుష్పాంజలి...!

అందమైన అచ్చుపనులకు ఆర్డర్లు ఇచ్చినయెడల సకాలములో ప్రింట్ చేసి ఇవ్వబడును

ఉదయా ప్రింటర్స్

ఫోన్: 43178

సుల్తాన్ బజార్, హైదరాబాదు

# కథ పేరేమిటి...?

మిత్రీ వారు స్నేహితునితో గలిసి శాంతి థియేటర్ కెళ్ళేరు రావడానికి తొమ్మిదిన్నర కావచ్చు. దయ చేసి డాబాఎక్కండి. మీపూర్తి స్వరూపాన్ని తనివితీరా ఆరాధించనివ్వండి, మీ ప్రేమ భృత్యుడు

శివప్రసాద్.

చదవడం కాగానే తలెత్తింది.

కర్టెన్ వేసుంది.

కిటికీ తలుపులకు బోల్టుపెట్టి డాబా పైకి ఎక్కింది

ప్రసాద్ నిరీక్షిస్తూ నిలబడ్డాడు.

అతనితో కళ్ళుగలిపి పువ్వును కళ్ళ కద్దుకుని తల్లోపెట్టుకుంది.

ప్రసాద్ కళ్ళు కృతజ్ఞతతో మెరిసేయి.!!

X X X

అన్నం వడ్డిస్తున్న భార్య నాపాద మస్తకం పరిశీలించేడు రఘునాధ్.

ఆవిడ ఒంటికి రోజ్ రంగుచీర బాగా వుంది వేసుకున్న ఒంటిపేట గొలుసు ఆ దరంగుతో కలసిపోయింది తల్లో మహారాణి తీవినివెలగ బెడ్తూ నవుతూంది రోజాపువ్వు రఘునాద్ మనస్సు అసూయతో నిండుకు ది

నేను సినిమా కెళ్ళినతరువాత ఎంత అందంగా అలంకరించుకు ది ??

ఆవిడ పెదేలు ఏవోమధురస్మృతులు నెమరు వేసుకుంటున్నట్లు వున్నట్లుండి సన్నగా నవుకుంటున్నాయి.

అంతే!!

చారు వడ్డిస్తున్న భార్యను ఎంగిలి చేత్తోనే చెంపమీద ఛెళ్ మనిపించేడు.

నిప్పైపోయింది కాత్యాయని!!

"దొంగ. ఎవడికోస మీసానినేషా లన్నీ." మాటలతో బాటుజుట్టు వంచి మరిరెండు గ్రుద్దేడు !!"

రాత్రి నిదుర కుపక్రమిస్తూన్న భర్త నడిగింది కాత్యాయని—

"ఏమండి నేను మిమ్ముల కొదిలి వుంటే మీకు హాయిగా వుంటుంది గదూ !!

'అంటే. ఏమిటా వాగుడు ? అంకె వేసేడు రఘునాద్ '

'అదేనండి. నేను చచ్చిపోతే '

'ఫీడావదులుతుంది. ఒత్తిపలికేడు.!! మరిమాట్లాడలేదు కాత్యాయని.

X X X

తెల్లవారింది.

ప్రత్యేకశ్రద్ధతో భర్తకు పరిచర్యలు జేసింది కాత్యాయని. మామూలు ధోరణిలోనే ఆఫీసుకెళ్ళేడు రఘునాద్.

న్యాయానికి నాకు కథను పెంచడం యిష్టం లేదు గాని. సాయంత్రం రఘునాద్ వచ్చేసరికి కాత్యాయనింట్లో లేదు అతడనుమానంతో బాధపడే కిటికీలో ఒక కవరుంది కించిత్ అనుమానపడ్డ రఘునాద్ ఆ లేఖను బాగా చదవసాగేడు.

పూజ్యశ్రీ శ్రీవారికి నమస్కారం.!!

మీరు నాకు చూపించిన మార్గన్నే అనుసరించి వెళుతున్నాను నేను లేకపోయినా మీరు బాధ పడరని తెలిసినా .. ఎందుకో నా మనసు మీ క్షేమాన్నె కోరుతుంది మీరు క్షమించలేరని తెలిసీ వెళుతున్నాను సెలవ్.

|  |
| --- |
| 1—4—1972 |
| కథ పేరు.................... |
| నిర్ణయించినవారి పేరు.......... |
| చిరునామా. ................. |

18-3-1972 సంచిక ఫలితాలు.

కథ పేరు:-

## "కూని అయిన నిజం"

శ్రీమతి ఎమ్ గిరిజ ...తెనాలి

ఈ పోటీకి పంపినవారి పేర్లు.

## "శిక్షకందని నేరస్తులు"

కొలనుపాక మురళీధరరావు

హైదరాబాదు.

## "జూదరి"

జయశ్రీ ...హైదరాబాదు.

## "రాబందులు"

ఎన్. ఆర్. శేషుబాబు

హైదరాబాదు.

## "ఓర్వని ఊర్వులు"

కె. హనుమంతరావు

హైదరాబాదు.

న్యాయంలేని దేశంలో
సాక్ష్యంలేని కేసు.

...కె. రాజేశ్వరరావు పరకాల.

ఈ పోటీలో విజయం పొందిన వారు శ్రీమతి ఎమ్. గిరిజ. తెనాలి వారికి బహుమతి అందచేయడమైనది.